సీ. పదుగురు తనుమెచ్చఁ బ్రతిఘటించి మా
టాడు వారలకు సడ్డాడ నేర్చు
సాధుల కపకృతి సల్పఁగా నెంచి కా
రాడు వారలకు సడ్డాడనేర్చు
అన్యాయపథమూని యార్యులతోడఁ బో
రాడు వారలకు సడ్డాడనేర్చుఁ
గాని కార్యమునకై కసిపట్టి కడఁగి మ
ట్టాడు వారలకు సడ్డాడనేర్చుఁ

గీ. బ్రోడ, సుమహితచరితుఁ "దడ్డాడ" వంశ
కలశవారాశినీహారకరుఁడు, ఘనుఁడ
తండు సామాన్యుఁడే మహోదారుఁడా శ్రీ
తావనపరాయణుండు నారాయణుండు.

సీ. ప్రస్తరించె ముదంబు భక్తిమై సేవించి
తగురీతిఁ దన తల్లిదండ్రులకును
బెట్టించె మిగుల సంప్రీతి నన్నంబు లే
దనకుండ నడిగిన యతిథికెల్ల

గీ. రత్నములకెల్ల నాయకరత్న మగుచుఁ
దమకుఁ బ్రేముడి రత్నమై తనరు నొక్క
యామలకమంతరత్నంబు హస్తయుగళిఁ
గొంటి రాడించి యాడించి యంటి రిట్లు.

మ. అబలారత్నమవీవునాపయినమూల్యంబైన యీరత్నముల్
ప్రబలామోదదవస్తువుల్ ప్రియపదార్థంబుల్ సదా నాకటం
చు బహూక్తిస్థితిమెచ్చికొల్పలికి-మించుంబోఁడియీరత్నమి
త్తుబళా! నీ జతురంగఖేలనమునందున్ గ్రిందుగావించినన్

వ. అనుచుఁ జతురంగబలంబులఁ గట్టాయితంబు సేయ
నొండొరుల గెలుపుటాస మోసులెత్త నెత్తులు పడుపుచు
నొక్కచో నుత్తలపడుచు మఱొక్కచో మదికి ధైర్యంబు
హత్తించుచు పిఱుతివియక యిరువురము ముమ్మరమ్ముగ
ఖేలనలాలసమానసులమయి యాడుచుండ నే నెట్లకేలకు.

గీ. మాఱుమూలసఁగాపున్న మంత్రివరుని
గీటడంచుచు-తెఱచిరా, జాటకట్టు-
అనుచు నాట ముగింపఁగ సంతఁ జింత
చేసి యీరీతి నానతిచ్చితిరి మీరు.

క. మృతిఁ గనెఁ బతి యను వాక్యము
శ్రుతిఁ శూలాహతిగ సోఁక సుశ్లోక పతి
వ్రత ప్రణయలీనమానస
మృత మయ్యెను జగతి నిట్టి మెలఁతలుకలరే?

గీ. తీరుతొలఁగిన మేల్మి బంగారుబొమ్మ
పోలెఁ గూలిన మల్లిక లీల లెంచి
పరవసంతుని బెడిదంపువార్తను విని
అచటివారెల్ల నిశ్చేష్టులైరి వసట.

మ. పతియున్ దత్సతియున్ మృతింగనుటఁ దద్వార్తసంప్రా
ప్తిచే శతధాభిన్నములై మనఃఫలకముల్ స్వాస్థ్యంబుఁ గోల్పో,
యిదు|స్థితిఁ దూలన్ వగకూరిమందిరివ్యథాంధీభూతచేతస్కు
లా|సతిబంధుల్ తరుణీమణీగుణయశస్సంపత్తి నగ్గించుచున్.

శా. అమ్మామల్లిక! నీవు నేఁడు శుభమస్తంచున్ గడున్ భక్తిమై
సమ్మోదమ్మున నోమునోఁచఁ గనువాంఛన్ వచ్చియయ్యో
య్యో మే|మిమ్మాడ్కిన్ నినుఁగోలుపోయి వగచే నిట్లాదు
మంచెప్డు స్వా|ప్నమ్మొందైన నెఱుంగమైతిమిగదే నాతల్లి
సాధ్వీమణీ!

